

పెద్దపల్లి చౌరస్తాలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ వెలిసిన ఫ్లెక్సీ



గోదావరిఖని స్టేడియంలో జరిగే దశాబ్ది ప్రగతి సభ కోసం వేసిన షామియానాలు



విఠల్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి పిలుస్తున్న 13వ డివిజన్ కార్పొరేటర్ రాకం లత

# ప్రగతి పండుగకు యువసారథి



పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రగతి నివేదన సభకు సిద్ధమవుతున్న వేదిక

## నేడు పెద్దపల్లి జిల్లాకు మంత్రి కేటీఆర్

- రామగుండం, పెద్దపల్లిలో పర్యటన
- ₹360 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ టవర్, ఇండస్ట్రియల్ పార్కుకు అంకురార్పణ
- దశాబ్ది ప్రగతి, ప్రగతి నివేదన సభలకు హాజరు
- పూర్తయిన ఏర్పాట్లు



గోదావరిఖనిలోని బల్దియా చౌరస్తాలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ వెలిసిన ఫ్లెక్సీలు

పెద్దపల్లి, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ ఆదివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి నేరుగా మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు వచ్చి, మధ్యాహ్నం వరకు అక్కడే పర్యటిస్తారు. ఆ తర్వాత 2 గంటలకు రామగుండం చేరుకుంటారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, మండలి చీఫ్ విప్ భానుప్రసాద్‌రావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకానితో కలిసి పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి కేటీఆర్ రామగుండం నియోకవర్గంలో ₹210 కోట్ల నిధులతో చేపట్టనున్న పనులకు, పెద్దపల్లిలో ₹150 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు అంకురార్పణ చేయనున్నారు. గోదావరిఖనిలో రామగుండం దశాబ్ది ప్రగతి సభతోపాటు పెద్దపల్లిలో ప్రగతి నివేధన సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.

### రామగుండంలో ₹210కోట్ల అభివృద్ధి పనులకు..

మంత్రి కేటీఆర్ తన పర్యటనలో భాగంగా రామగుండం నియోకవర్గంలో ₹210 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు అంకురార్పణ చేయనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు రామగుండానికి రానున్న ఆయన, ముందుగా గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూస్టేడియానికి చేరుకుంటారు. గోదావరిఖనిలో ఐటీ టవర్, అంతర్గాంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణ పనులకు సంబంధించి అక్కడే ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ₹100 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల పైలాన్‌తోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఖురూజ్‌కమ్మీ భూములకు సంబంధించి 600 మంది పెద్దంపేట్, రాయదండి ప్రజలకు హక్కు పత్రాలు అందిస్తారు. జీవో 76 ద్వారా సింగరేణి స్థలాల్లో అనేక ఏండ్లుగా జీవిస్తున్న కుటుంబాలకు, 58, 59జీవో ద్వారా మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ స్థలాల్లో అనేక ఏండ్లుగా నివాసముంటున్న వారికి ఇంటి పట్టాలు అందిస్తారు. అలాగే, గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, 3425 మందికి ₹4వేల చొప్పున ఆసరా పింఛన్లు పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మంత్రి కేటీఆర్ 'రామగుండం దశాబ్ది ప్రగతి సభ'లో పాల్గొని ప్రసంగించనున్నారు.


### పెద్దపల్లిలో ₹150కోట్ల పనులకు..

రామగుండం పర్యటన తర్వాత సాయంత్రం 4 గంటలకు మంత్రి కేటీఆర్ పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. అక్కడే ₹150 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు శంకుస్థాపన చేస్తారు. మొదటగా ఆర్అండ్‌బీ రోడ్ల శిలాఫలకం ఆవిష్కరిస్తారు. ₹కోటితో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిచనున్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ₹25 కోట్ల టీఎఫ్ఐడీసీ నిధులతో రోడ్లు, డ్రైనేజీల పనులను ప్రారంభిస్తారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని ₹50 లక్షల నిధులతో నిర్మించిన అమర్‌నగర్ జంక్షన్, రోడ్ డివైడర్స్, సెంట్రల్ లైటింగ్స్‌ను ఆయన ప్రారంభించనున్నారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో ₹25 కోట్ల టీఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ₹100 కోట్లతో నిర్మించనున్న పనులను ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం గృహలక్ష్మి, దళితబంధు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేస్తారు. ఆ తర్వాత మున్సిపల్ చెత్త వాహనాలను ప్రారంభిస్తారు. అనంతరం 'ప్రగ తి నివేదన సభ'లో మంత్రి కేటీఆర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించి, హైదరాబాద్ వెళ్లి పోనున్నారు.

### ముస్తాబైన రామగుండం, పెద్దపల్లి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటనకు రామగుండం, పెద్దపల్లిలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయాచోట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు ఆయా పట్టణాలు అందందా ముస్తాబయ్యాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కటౌట్లు, ఫ్లెక్సీలతో దారులు, కూడళ్లు గులాబీమయమయ్యాయి. పెద్దపల్లి, రామగుండంలో సభా స్థలి ఆవరణలను జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు.

# కంటికి రెప్పలా కాపాడుకుంటాం



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకురాలు

గోదావరిఖని, సెప్టెంబర్ 30: ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భరోసానిచ్చారు. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్‌కు చెందిన బీసీ సెల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొత్తపల్లి మౌనిక బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం రమేశ్‌నగర్‌లో ఆమెకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై పల్లె, పట్టణం అని తేడా లేకుండా వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, చిట్టవేణి వేణు, మీసాల సతీశ్, రమేశ్, నీలం రాజు, రాణి ఉన్నారు.

# కాంగ్రెస్‌వి అబద్ధాల గ్యారెంటీలు

- 50 ఏండ్ల పాలనలో చేసిందేమీలేదు
- సీఎం కేసీఆర్ పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- ₹2.20కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



ధర్మారం : నర్సింగాపూర్‌లో కుమ్మరి సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మారం, సెప్టెంబర్ 30: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరిట చెబుతున్న అబద్ధాలను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. యాభై ఏండ్లు పాలించిన ఆ పార్టీ ప్రజలకు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని చెప్పారు. శనివారం ధర్మారం మండలంలోని నర్సింగాపూర్, పత్తిపాక, మల్లాపూర్, బంజేరుపల్లి, ధర్మారం, కొత్తపల్లి, నందిమేడారం, గోపాలరావుపేటల్లో సుడిగాలి పర్యటన చేశారు. ₹2.20 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మల్లాపూర్‌లో రూ.25 లక్షలతో నిర్మించిన సింగిల్ విండో గోదాంను ప్రారంభించి మాట్లాడారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న హస్తం పార్టీ అభివృద్ధిని మరిచి అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. దళితుల వెనుకబాటు పాపం ఆపార్టీదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలు, ఎరువుల కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఇన్నాళ్లు కనిపించకుండ పోయిన ఆ పార్టీ నాయకులు ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో పల్లెలకు వస్తున్నారని మండిపడ్డారు. బూటకపు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వారి మాటలు 'నమ్మి నాన పోస్తే పుచ్చి బుర్రలైనట్లు' ఉంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో ₹200 పింఛన్ వచ్చేదని, కానీ సీఎం కేసీఆర్ మానవతా దృక్పథంతో ₹2016కు పెంచారని చెప్పారు. రైతుల కోసం రైతుబంధు, 24 గంటల కరెంట్, రైతుబీమా, రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి సాగు రంగాన్ని పండుగ చేశారని చెప్పారు. 'పుష్కలంగా నీళ్లు.. ఫుల్ కరెంట్.. ఆయన విధాన'మని చెప్పారు. ప్రజలు ఆలోచించి పనిచేసే సర్కారును ఆదరించాలని కోరారు. సమావేశంలో పత్తిపాక. నందిమేడారం ప్యాక్స్ చైర్మన్లు నోముల వెంకట్‌రెడ్డి, ముత్యాల బలరాంరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పద్మజా జితేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచులు సురకంటి శ్రీనివాసరెడ్డి, బద్దం సుజాత, గంధం వరలక్ష్మి, కళ్లెం గంగారెడ్డి, పూస్కూరు జితేందర్ రావు, కోమటిరెడ్డి లలిత, సామంతుల జానకి, జనగామ అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్లు పసునూటి శ్రీనివాస్, సామంతుల రాజమల్లు, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు ఎగ్గెల స్వామి, పూస్కూరు రామారావు, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఎంపీటీసీలు బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, భూక్య సరిత, గాగిరెడ్డి వేణు గోపాల్‌రెడ్డి, తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, కట్ట సరోజ, జనగామ లక్ష్మి పాల్గొన్నారు.